25-5-2005

**ఆర్‌బిఐ/2004-05/479**

**సిఒ.డిటి.15.02.001/హెచ్-9844-9866/2004-05**

జనరల్ మేనేజర్

గవర్నమెంట్ అకౌంట్స్ డిపార్ట్‌మెంట్

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అండ్ అసోసియేట్ బ్యాంక్స్

అలహాబాద్ బ్యాంక్ / బ్యాంక్ ఆఫ్ బరోడా / బ్యాంక్ ఆఫ్ ఇండియా/

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర/కెనరాబ్యాంక్ / సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కార్పొరేషన్ బ్యాంక్/దీనా బ్యాంక్ / ఇండియన్ బ్యాంక్ /

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ / పంజాబ్ నేషనల్ బ్యాంక్ / సిండికేట్ బ్యాంక్ /

యూకో బ్యాంక్ / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా / యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఆర్యా,

**ప్రజాభవిష్యనిధి పథకం 1968 - స్పష్టీకరణలు**

14.05.2005 నాటి మా సర్క్యులర్ (గస్తీ పత్రం) (నెం. సిఒ. డిటి 15.02.001/హెచ్-9593-9615/2004-05) గమనించండి. వాటిలో 13.05.2005 నాటి భారత ప్రభుత్వం ప్రజాభవిష్యనిధి పథకం 1968లో, ఆర్థిక మంత్రిత్వశాఖ వారు ప్రకటన ద్వారా చేసిన మార్పులు కూడా ఉన్నాయి.

2. ఈ సందర్భంగా భారత ప్రభుత్వం ఆర్థిక మంత్రిత్వశాఖ (పత్రం నెం. ఎఫ్ నెం. 2/8/2005 - ఎన్ఎస్-11 తేది మే 20, 2005) ఇతర విషయాలతో పాటు దిగువ స్పష్టీకరణలు జారీ చేసింది.

ఎ) వివిధ చిన్న మొత్తాల పొదుపు పథకాలకు సవరణలు చేసి పెట్టుబడులను కేవలం వ్యక్తులకే పరిమితం చేసింది. న్యాయపరవ్యక్తుల పేరిట (హిందూ అవిభాజ్యకుటుంబం (హెచ్‌యుఎఫ్), ట్రస్టులు, భవిష్యనిధులు మొ||) అంటే వ్యక్తులు కాని వ్యక్తుల ఏకైక లేదా సంయుక్త ఖాతాలు లేదా మైనర్ల తరఫున, మానసిక వైకల్యంగల వారి తరఫున సంరక్షకుల డిపాజిట్లు, ఖాతాలు-(నియమాలమేరకు) 13-5-2005 నాటికి లేదా ఆ తరవాత ప్రజాభవిష్యనిధి పథకం 1968తోసహా చిన్న మొత్తాల పొదుపు పథకంలో ఉంటే మొదటి చర్య నుంచీ (అబ్ఇన్షియో) చెల్లనివిగా పరిగణించి తక్షణ చర్య తీసుకొని అటువంటి ఖాతాలను మూసివేసి డిపాజిట్లను **ఎటువంటి వడ్డీ లేకుండా డిపాజిటర్లకు** వెనక్కు

చెల్లించాలి.

బి) 13.05.2005 నాటికి సవరణలు చేసేనాటికి ముందు నియమాల ప్రకారం తెరిచిన **ప్రస్తుత ఖాతాలకు** ఇవి **వర్తించవు.** ఇవి పరిపక్వత దాకా కొనసాగుతాయి. వీటికి డిపాజిట్ చేయడం/నగదు వెనక్కు తీసుకోవడం వంటివి ఆయానియమాల ప్రకారం అనుమతిస్తారు. అయితే ప్రస్తుత ఖాతాల కొనసాగింపు 13.5.2005 నాటి సవరణలకు అనుగుణంగా ఉంటుంది.

3. పై అంశాలను దృష్టిలో ఉంచుకొని తగిన సూచనలను మీ అధీకృత శాఖలకు/కార్యాలయాలకు పిపిఎఫ్ పథకం, 1968 కార్యకలాపాలకోసం జారీచేసి, కఠినంగా అనువర్తించమని కోరాలి.

4. దయచేసి అందినట్లు తెలపండి.

మీ విధేయుడు

**(డి. రాజగోపాలరావు)**

డిప్యూటి జనరల్ మేనేజర్